ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, ఏప్రిల్ 21, 2026 పేజీలు: 6



# అకాల వర్షం.. అపార నష్టం

నిజామాబాద్(ప్రజాజ్యోతి)

అకాల వర్షాలు రైతులను నిండా ముంచుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం రాత్రి నుండి మంగళవారం ఉదయం వరకు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. అకాల వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలులకు వరి, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. చేతికందొచ్చిన మామిడి పంట సైతం నేల పాలయింది. నిజామా బాద్, సిద్ధిపేట, జగిత్యాల, నిర్మల్, జనగామ, ఆదిలాబాద్, జగిత్యాల తదితర జిల్లాల్లో అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.

ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్లో పసుపు వరదనీటిలో తడిసిపోయింది. జిల్లాలో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం అన్నదాతను

# జర చూడండి సారు..!

బిచ్కుంద మండలం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 20

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో 1 వ వార్డు నందు మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలువలు చాలా రోజులుగా శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎస్సీ కాలనీవాసులు చెబుతున్న వివరాల ప్రకారం వార్డులో మురికి కాలువలు తీయడానికి పంచాయతీ సిబ్బంది రావడం లేదని తెలిపారు. ఇంటి పన్నులు, ఇతర చార్జీలు వసూలు చేయడానికి మాత్రం అధికారులు తరచూ వస్తున్నారని, కానీ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై పలుమార్లు పంచాయతీ కార్యాలయాన్ని ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లిన గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి ను



## అలంకార ప్రాయంగా ప్రయాణ ప్రాంగణం

### –బస్సుల కోసం ఎండలోనే నిరీక్షణ..



# అలంకార ప్రాయంగా ప్రయాణ ప్రాంగణం

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో మరమ్మత్తులు పూర్తి చేసుకున్న ప్రయాణ ప్రాంగణం అలంకార ప్రాయంగామారింది.రూ.21.5 లక్షల రూపాయల నిధులతో సుందరంగా తీర్చిదిద్ది ప్రయాణికుల సోకార్యార్థం మేరకు ఇటీవలే ప్రారంభించినప్పటికీ ఈ దారిలో వెళ్లే బస్సులు ప్రాంగణంలోకి రాక రోడ్డుపై నిలుపుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.మండల కేంద్రం నుంచి మెదక్,హైదరాబాద్,బోధన్,బాన్సువాడ,ఎల్లారెడ్డి సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు మండల కేంద్రంలోని గోపాల్ పెట్ బస్టాండ్ కు వచ్చి బస్సులు ఎక్కుతారు.ఇటువైపు వెళ్లే బస్సులు బస్టాండ్ లోకి రాక జాతీయ రహదారి 765–డి పై నిలపడం ద్వారా రోడ్డు రద్దీ అవుతుందని,ప్రయాణికులు ప్రమాదకరంగా జాతీయ రహదారి దాటి బస్సులు ఎక్కుతున్నారు.అలాగే ఎండలో బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని,తీవ్ర ఎండలు ఉన్న గమ్యాన్ని చేర్చే బస్సులు బస్టాండ్ కు రాక రోడ్డుపైన ,ప్రక్కన దుకాణల వద్ద ప్రయాణికులు పడిగాపులు గాస్తున్నారు.ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణం అలంకారంగా కాకుండా ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రతి బస్సు ప్రాంగణంలోకి రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం





ఆగమాగం చేసింది. కళ్లాల్లో ఆరబోసిన పసుపు, ఎర్ర జొన్న, జొన్న, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. ధర్పల్లి, సిరికొండ మండలాలలో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. ఈదురుగాలులకు మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగాయి. చేతికొచ్చిన మామిడికాయలు నేలరాలాయి. మార్కెట్ యార్డులో ఆరబెట్టిన మక్కలు తడిసిపోయాయి. జిల్లాలో కురిసిన అకాల వర్షానికి అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన మామిడి పంట నేలపాలయింది. కళ్లల్లో ఆరబెట్టిన పసుపుకొమ్ములు తడిసి ముద్దయ్యాయి.

మొక్కజొన్న పంట నేలకొరిగింది

రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. . అక్కడక్కడ చెట్లు సైతం నేలకొరిగాయి. పెద్దపల్లి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సుమారు 30 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కురిసిన అకాల వర్షానికి వరి, మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టపోవడంతో రైతులు విలపిస్తున్నారు.

3000 ఎకరాల్లో మొక్కజొన్న నేల

అకాల వర్షానికి చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. నిన్న రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా మామిడి, మొక్కజొన్న, నువ్వుల పంటలు నేలరాలాయి. జిల్లా వ్యాప్తంగా వంద ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు సమాచారం. జిల్లావ్యాప్తంగా సుమారు మూడు వేల ఎకరాల్లో వరి, 3000 ఎకరాల్లో మొక్కజొన్న నేల రాలాగా, సుమారు 4000 ఎకరాల్లో మామిడి కాయలు రాలినట్లు సమాచారం. ప్రతీ ఏడాది పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలాంటి ఈదురు గాలులు, అకాల వర్షాలు కురవడం వల్ల భారీ నష్టాలు ఎదుర్కొంటున్నమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ నష్టపరిహారం అందించాలని విజప్తి చేస్తున్నారు.

ఉదయం కురిసిన వర్షానికి ఇంటి రెండో అంతస్తుకు సంబంధించిన ప్రహరీ గోడ కూలి కారు మీద పడింది. రెండో అంతస్తు నుంచి గోడ కూలి పడటంతో కారు పూర్తిగా ధ్వంసమయింది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మూడు రోజులపాటు గరిష్ట ఉష్ణోగ్రతలు ఇంచుమించు ఇదేస్థాయిలో కొనసాగుతాయని తెలిపింది. రాష్ట్రం లో బుధ, గురువారాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.



# జర చూడండి సారు..!

ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు పెరిగి, దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి





మురికి కాలువలను శుభ్రం చేయాలని, వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని 1వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ఆదర్శ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్....

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):

99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల వసతి గృహాన్ని తహశీల్దార్ బిక్షపతి సందర్శించి తనిఖీ చేసారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి,విద్యార్థుల బస చేసే గదులు,మరుగుదొడ్లు తనిఖీ చేశారు.విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను, సమస్యలను హాస్టల్ వార్డెన్ నిర్మలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,మెనూ ప్రకారం భోజనం అందించాలని,వసతి గృహంలోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని,వసతి గృహం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించాలని హాస్టల్ వార్డెన్ నిర్మలకు ఆదేశించారు.ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పిస్తామని ఆయన తెలిపారు.తహశీల్దార్ వెంట ఆర్ఐ మహేందర్ కుమార్,జిపివో సాయిలు ఉన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా 'ఎడ్యుకేషన్ డే' వేడుకలు

## – చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది

**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**
మండలంలోని క్యాసం పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో ఎడ్యుకేషన్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాపట్ల చైతన్యాన్ని పెంపొందించింది.
ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల ప్రాథమిక విద్య, స్కూల్ రెడినెస్, పోషణ, మానసిక వికాసం వంటి అంశాలపై తల్లిదండ్రులకు, అంగన్వాడి సిబ్బందికి విస్తృత అవగాహన కల్పించారు. చిన్ననాటి నుంచే పిల్లలకు సరైన విద్యా పునాది ఏర్పడితేనే భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని వివరించారు.
గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించి, వారికి మంచి విద్య అందేలా సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ, డాక్టర్, ఏఎన్ఎం, స్కూల్ టీచర్లు కూడా విద్య ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించారు.
ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు శోభ, సుజాత ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు పాటలు,




నృత్యాలు, ఆటల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. తల్లులు కూడా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదే రోజు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వద్ద ముగ్గులు వేయడం ద్వారా స్వచ్ఛత, సాంప్రదాయాలకు ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో విద్యపై అవగాహన పెరగడమే కాకుండా, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులు కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లకు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.
జిల్లా జనరల్ సెక్రటరీ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు సురక్షితమైన నివాసం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు, నాయకులు హనుమన్ల రామ్ కుమార్, సిద్ధిరాములు, రామా గౌడ్, భూమిని బాలరాజ్, మల్లారెడ్డి, గోపి తదితరులు కూడా పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.



గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి కుటుంబానికి ప్రాథమిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది.

# కొండాపూర్‌లో హోమియోపతి వైద్య శిబిరం

## ఉచిత మందుల పంపిణీ




**రాజంపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం కొండాపూర్ పరిధిలోని ఇంటి తండాలో హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానికంగా ఏర్పాటు చేసి, హోమియోపతి వైద్యురాలు పద్మశ్రీ ఆధ్వర్యంలో రోగులను పరిశీలించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యురాలు సూచించారు. శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, తగినంత నీరు తాగడం వంటి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిసరి కృష్ణ, ఉప సర్పంచ్ వెంకట్, ఏబివిఎస్ఎస్ అధ్యక్షుడు గణేశ్ నాయక్, ప్రధాన కార్యదర్శి పండరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాయిపల్లిలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ



**రాజంపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం పెద్దాయిపల్లిలో సోమవారం బసవేశ్వర స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పైడి ఎల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు బసవేశ్వర స్వామి బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సత్యం, సమానత్వం మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకను విజయవంతం చేశారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సదాశివనగర్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**
మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ లాల్ సింగ్, ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ ధనారులను నమ్మి దళారుల చేతకు ధాన్యం పోకుండా రైతులు మోసపోకుండా ఉండేందుకే మన గ్రామంలో మన గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది రైతులు కేంద్రం సరివినియోగం చేసుకొని మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు కుట్టు శిక్షణ ప్రారంభం

**రాజంపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి జిల్లాలో మహిళా సాధికారతకు దోహదపడే శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు పాఠశాల దుస్తుల కుట్టుపై నాలుగు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నారు. కామారెడ్డి పట్టణంలోని పెద్ద బజార్ ప్రాంతంలోని శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాజంపేట మండలం నుంచి మొత్తం 19 మంది మహిళలు పాల్గొంటున్నారు. అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. శిక్షణలో యంత్ర వినియోగం, కొలతలు, కత్తిరింపు, కుట్టు విధానాలు, నాణ్యత ప్రమాణాలపై బోధిస్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక పాల్గొన్న వారికి ధృవపత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.




# ప్రజావాణికి 141. దరఖాస్తులు

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20. (ప్రజాజ్యోతి)**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీదారుల నుండి 141 దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన, సంబంధిత శాఖాధికారులతో వాటిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



# గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కొత్తగా నిర్మించిన ఇళ్లలో లబ్ధిదారులు ఆనందంగా గృహప్రవేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ కూడా కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఈ గృహప్రవేశ కార్యక్రమం గ్రామంలో ఆనందం, ఐక్యతను ప్రతిబింబించింది.

# మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 20: (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వరుడు సమానత్వం, సత్యం, న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో కులమత భేదాలు తొలగి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. శ్రమకు గౌరవం, నిజాయితీ, సేవా భావం వంటి విలువలను ఆయన బోధించారని గుర్తు చేశారు. యువత మహాత్మ బసవేశ్వర ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని, విద్యాభివృద్ధితో పాటు మానవతా విలువలను పెంపొందించుకోవాలని వక్తలు సూచించారు. మహిళలకు గౌరవం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన



సేవలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం భక్తులు జయజయధ్వానాలతో వేడుకలను ఆనందోత్సాహాలతో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ శాసనసభ్యులు సౌధాగర్ గంగారం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బి. ఆర్. ఎస్ పార్టీ మాజీ యం.పి. పి ప్రతాప్ రెడ్డి, నాయకులు బస్వరాజు దేశాయ్, కాశీనాథ్, సంతోష్ దేశాయ్, రాజు దేశాయ్, వీరేశం, నాగిరెడ్డి, ఆనంద్, మరియు వీర శైవ సంఘ నాయకులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**సదాశివనగర్,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాలకు గృహ ప్రవేశల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ లావణ్య-రమేష్. హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. కి ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం. పాలకవర్గ సభ్యులు రమేష్. శ్రీకాంత్. నందకుమార్. పద్మ. జ్యోతి. గంగయ్య. సౌమ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు

### --డాక్టర్ సురేష్

రామారెడ్డి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ సురేష్ సమక్షంలో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకా అవగాహన టీకా కార్యక్రమం ప్రతి రోజు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించబడుతోంది
ఈ టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షణ ఇస్తుంది. అలాగే హ్యూమన్ పాపిలోమా వైరస్ నుండి కూడా రక్షిస్తుంది 14 సంవత్సరాలు ఉన్న బాలికలు మాత్రమే ఈ టీకా తీసుకోవాల్సి ఉంటుంది ఎలాంటి ఎటువంటి అపోహలు లేవు ఇది సురక్షితమైనది. ప్రభావవంత మైనది అర్హత ఉన్న అన్ని బాలికలకు ఈ టీకా అత్యంత అవసరం. ఈ కార్యక్రమం లో వాక్సినటర్ జ్యోతి ఏఎన్ఎంఎస్ శోభ, మహేశ్వరీ , జానకమ్మ, హెల్త్ సూపర్వైజర్, ఆశాలు పాల్గొన్నారు.



## చిన్నారులకు విద్యావైపు ప్రోత్సహించాలి

### -అంగన్ వాడి సూపర్ వైజర్ హారతి



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):**
చిన్నారులకు విద్యావైపు ప్రోత్సహించాలని అంగన్వాడీ సూపర్ వైజర్ హారతి అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు మరియు చిన్నారులకు పౌష్టిక ఆహార లోపాన్ని తగ్గించడమే పోషణ పక్వాడ ఉద్దేశ్యమని,అంగన్ వాడి నుంచి ఈ సంవత్సరం పాఠశాలకు వెళ్లే చిన్నారులకు గ్రాడ్యువేషన్ డే నిర్వహించామని, చిన్నారులు అంగన్ వాడిలో అక్షరమాల,అంకెలు,పద్యాలు,పాటలు,కథలు నేర్చుకున్నారని ఈ చిన్నారులకు సర్టిఫికెట్లతొ పట్టు బహుమతులు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లితండ్రులకు ఆహ్వానించి పిల్లల ప్రగతిని వివరించి,గ్రేడింగ్ రిపోర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకాగౌడ్, ఉపసర్పంచ్ కొత్తపేట శ్రీనివాస్,అంగన్ వాడి టీచర్ ఖమర్ సుల్తానా,గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా పేదలకు అన్నదానం -- మజ్జిగ పంపిణీ

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20. (ప్రజాజ్యోతి)**
ప్రపంచ మానవ, వినియోగదారుల, బాలల హక్కులు సేవా సంస్థ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా కామారెడ్డి పట్టణంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సంస్థ గ్లోబల్ ఫౌండర్ నేరేళ్ల మల్యాద్రి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ స్టేట్ ప్రింట్ మీడియా ఇంచార్జ్ కొడిప్యాక సాయిరాం తెలిపారు. అందులో భాగంగా సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించడంతో పాటు వేసవి దాహాన్ని తీర్చేందుకు మజ్జిగను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కొనసాగిస్తామని తెలిపారు.



## పెద్దాయిపల్లిలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ

**రాజంపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం పెద్దాయిపల్లి గ్రామంలో శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర స్వామి బోధనలు సమాజానికి ఆదర్శప్రాయమని, ఆయన చూపిన సమానత్వం, నీతి మార్గాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ సౌందర్య, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు మహేశ్వర్, బసవన్న, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# డ్రంక్ ఒ డ్రైవ్ తనిఖీలు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

**- క్షణికానందం కోసం కుటుంబాలను రోడ్డున పడేయకండి**
**-మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే**
**- జిల్లాలో 80 మందిపై కోర్ట్ శిక్షలు, ?1.22 లక్షల జరిమానా**
**- జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర,**






కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ ఒ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 80 కేసులు నమోదు చేయబడినవి. జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఈ తనిఖీలు కఠినంగా నిర్వహించబడ్డాయి. డ్రంక్ ఒ డ్రైవ్‌కు పాల్పడిన వారిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు ద్వారా మొత్తం ?1,22,400/- జరిమానా విధించబడింది. అలాగే 6 మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించబడింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. ప్రజల్లో అవగాహన పెంచడం, బాధ్యతారాహిత్యపు డ్రైవింగ్‌ను నియంత్రించడం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ నిర్ణయ సామర్థ్యం తగ్గి, తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, అది ప్రాణాంతక నిర్ణయం, ఒక్కరి నిర్లక్ష్యం, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది" అని స్పష్టం చేశారు. అలాగే, "మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తోంది. మీరే వారి బలం. క్షణికానందం కోసం మద్యం సేవించి వారి జీవితాలను చీకటిలోకి నెట్టకండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. డ్రంక్ ఒ డ్రైవ్‌కు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లాలో తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 108 అంబులెన్స్ ల ఆకస్మిక తనిఖీలు



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలో సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనాలను జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ ఇండియా హెల్త్ సర్వీస్ ఆడిట్ ఫయాజ్ తనిఖీ చేశారు.ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా 108 వాహనాల్లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, బీపీ మానిటర్లు, ఆక్సిజన్ సిలిండర్లు వంటి సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు పైలట్లు ఎప్పుడూ వాహనం దగ్గరే సిద్ధంగా ఉండాలని, కాల్ వచ్చిన వెంటనే బయలుదేరి రోగులకు తక్షణ సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ తిరుపతి,పీఎం జనార్దన్,ఈఎంటీ అనిల్, పైలట్ దళపతి పాల్గొన్నారు.

## అంగన్వాడి ప్రీ- స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

**రామారెడ్డి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా అంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్ జ్యోతి పర్యవేక్షణలో అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా



పోషణ పక్షోత్సవం ముగింపు సందర్భంగా, అంగన్‌వాడీ కేంద్రంలో స్నాతకోత్సవ దినోత్సవం జపడం జరిగింది. ఈ యొక్క అంగన్వాడి సెంటర్ లో పిల్లలు పోషకాహారంతో పాటు ప్రాథమిక విద్యా నైపుణ్యాలను కూడా నేర్చుకున్నారు. ఇప్పుడు మొదటి తరగతికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు.పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలను నూతన ఉత్తేజంతో ఒకటో తరగతికి స్వాగతం తెలిపే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు చిన్నపిల్లల తల్లులు, చిన్నపిల్లలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల కోసం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మహాధర్నా

## రోడ్డుపై బైఠాయించిన రైతులు

**గాంధారి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**
గిట్టుబాటు ధర లేక నష్టాల్లో కూరుకుపోయిన రైతులు గాంధారి మండల కేంద్రంలో సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పెద్ద ఎత్తున అన్నదాతలు పాల్గొని, మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ--గాంధారి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలపడంతో ట్రాఫిక్ స్తంభించింది.పంటలు పండించడానికి భారీగా ఖర్చులు పెట్టినా, అమ్మకాల సమయంలో సరైన ధర దక్కడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను పలుమార్లు సంప్రదించినా స్పందన లేకపోవడంతో చివరకు రోడ్డెక్కాల్సి వచ్చిందని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతుకు అందక, మధ్యవర్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. దీంతో క్వింటాల్‌కు సుమారు 700/-రూపాయల నుండి 1100/- వరకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. "అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదు.



నష్టాలతో అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ఎం ఎస్ పి కే పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. దళారుల దోపిడీని అరికట్టాలని కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని భారతీయ కిసాన్ సంఘ్ నేతలు హెచ్చరించారు.

# మైనార్టీ, బీసీ గర్ల్స్ హాస్టళ్లపై ఎంపీడీవో హెప్సీబా రాణి సుదీర్ఘ తనికి

**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**
విద్యార్థినులకు ప్రభుత్వం అందిస్తున్న వసతి, ఆహారం, ప్రాథమిక సదుపాయాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే దానిపై కామారెడ్డి మండల కేంద్రంలోని మైనార్టీ గర్ల్స్ హాస్టల్, బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టళ్లను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హెప్సీబా రాణి సుదీర్ఘంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలోని ప్రతి విభాగాన్ని పరిశీలిస్తూ, నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించి అధికారులకు సూచనలు ఇచ్చారు.
ముందుగా హాస్టల్ గదులను సందర్శించిన ఎంపీడీవో, విద్యార్థినుల వసతి పరిస్థితులు, పడకల అమరిక, గాలి-వెలుతురు సదుపాయాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను సమీక్షించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వారితో మాట్లాడి సమస్యలను ఆరా తీశారు. కొన్ని చోట్ల పరిశుభ్రత లోపాలు ఉన్నట్లు గుర్తించి వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం వంటశాలను పరిశీలించి, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట ప్రక్రియ, వంటగది పరిశుభ్రతపై సమగ్రంగా విచారణ చేశారు. విద్యార్థినులకు సమయానికి పోషకాహారం అందేలా చూసుకోవాలని, ఆహారం నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని వార్డెన్‌కు కఠినంగా సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.తాగునీటి సదుపాయాలపై కూడా ఎంపీడీవో దృష్టి సారించారు. శుద్ధి చేసిన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకులను తరచూ శుభ్రపరచాలని సూచించారు. అలాగే విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించారు.
హాస్టల్‌లో భద్రతా చర్యలపై ప్రత్యేకంగా ఆరా తీసిన ఆమె, విద్యార్థినుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ పరిసరాలను సురక్షితంగా ఉంచడం, రాత్రి వేళల్లో పర్యవేక్షణ పెంచడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని తెలిపారు.
ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో, ఆ సదుపాయాలు పూర్తి స్థాయిలో వారికి చేరేలా అధికారులు కృషి చేయాలని హెప్సీబా రాణి అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం, లోపాలు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 20..**
నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇళ్ల నిర్మాణానికి నేడు ఘనంగా భూమి పూజ నిర్వహించారు పిసిసి డెలికేట్ అంకుశంకర్ విద్యార్థిగా హాజరై ఈ నిర్మాణ పనులను ప్రారంభించడం ఈ కార్యక్రమంలో సాలుర ఎమ్మార్వో ఎంపీడీవో హౌసింగ్ ఏ ఈ.లతో వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గంగశంకర్ మాట్లాడుతూ అరుహులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చే ప్రభుత్వ లక్ష్యమని లబ్ధిదారులకు ఆహ్వాన కల్పించేందుకే ఈ నమూనా ఇంటిని నియమిస్తున్నట్లు తెలిపారు అధికారులు ప్రజాప్రతితులు సమన్వయంతో పనిచేసి ఇల్లా నిర్మాణ పథకాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు



# ఎస్సీ బాయ్స్ హాస్టల్, టీఎంఆర్ఎస్ హాస్టళ్లపై ఎంపీఓ త్రివేద్ తనిఖీ

### -ఆహారం, వసతి, పరిశుభ్రతపై కఠిన సూచనలు



**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరియు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ () పరిధిలో నడుస్తున్న ప్రజా పాలనలో భాగంగా హాస్టళ్లలో ఎంపీఓ త్రివేద్ సుదీర్ఘంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత, వసతి సదుపాయాలు, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, భద్రత వంటి అంశాలపై లోతుగా పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.
ముందుగా హాస్టల్ వంటశాలను పరిశీలించిన ఎంపీఓ, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట విధానం, వంటగది పరిశుభ్రతపై సమగ్రంగా పరిశీలించి, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా శుభ్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా సన్నబియ్యం (ఫైన్ రైస్) వినియోగం జరుగుతున్నదా అనే అంశాన్ని ప్రత్యేకంగా తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నాణ్యమైన బియ్యంతోనే వంట చేయాలని కఠినంగా ఆదేశించారు.
విద్యార్థులకు సమయానికి పోషకాహారం అందేలా మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని, ఆహారం నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శుభ్రమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకులను తరచుగా శుభ్రపరచాలని సూచించారు.
తదుపరి హాస్టల్ గదులను సందర్శించిన ఆయన, పడకల అమరిక, గాలి--వెలుతురు సదుపాయాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. కొన్నిచోట్ల పరిశుభ్రత లోపాలు గమనించిన ఎంపీఓ వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, నీటి సమస్యలు, వసతి ఇబ్బందులపై విద్యార్థుల నుంచి అభిప్రాయాలు సేకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
హాస్టళ్లలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పర్యవేక్షణ పెంచాలని, విద్యార్థుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం అందిస్తున్న సదుపాయాలు పూర్తిగా వారికి చేరేలా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. హాస్టల్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం కనిపించినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీఓ త్రివేద్ హెచ్చరించారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో సంతోష్ కుమార్

### -విద్యార్థుల భోజనాన్ని రుచి చూసిన ఎంపీడీవో
### -మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచన



**సదాశివనగర్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**
99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సదాశివనగర్ మండలం లోని కుప్రియల్ గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని ఎంపీడీవో సంతోష్ కుమార్. సందర్శించి తనిఖీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి విద్యార్థుల బస చేసే గదులు,మరుగుదొడ్లు భోజనశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను సమస్యలను ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని వసతి గృహంలోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని వసతి గృహం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించాలని విద్యార్థులు తినే భోజనాన్ని రుచి చూచి ప్రిన్సిపాల్ కు తగు సూచనలు ఇచ్చారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఎంపీడీవో వెంట సర్పంచ్ రాజమణి-సాయిలు గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్. ఉన్నారు.

# చద్మల్ తండాలో ఆధ్యాత్మిక సందడి

### పంజాబ్ నుంచి విచ్చేసిన గురు కమల్దీప్ సింగ్ మహారాజ్‌కు ఘన స్వాగతం

**గాంధారి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం చద్మల్ తండాలో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్ జిల్లా కర్తార్‌పూర్ గ్రామం నుంచి గురు కమల్దీప్ సింగ్ మహారాజ్ విచ్చేసి భక్తులకు దర్శనమిచ్చారు. సిక్కు సంప్రదాయంలోని ఐదవ గురువు గురు అర్జున్ దేవ్ జీ వారసత్వానికి చెందిన ఈ పర్యటన లబనా సమాజంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.గురు దిపేందర్ సింగ్ మహారాజ్ కుమారుడైన గురు కమల్దీప్ సింగ్ మహారాజ్, స్థానిక బస్సి అమర్ సింగ్ నాయక్ నివాసానికి గురు గాద్ది, నిశాన్‌తో చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, లబనా సమాజం నాయకులు మహారాజ్‌కు పూల దండలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.మహారాజ్ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సేవా భావం, గురు సంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవి సింగ్, లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్, జగదీష్ నాయక్, రాతిరామ్ నాయక్‌తో పాటు తండా నాయకులు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జొన్నల కొనుగోలు కేంద్రం కోసం రైతుల ధర్నా






**పెద్దకొడప్గల్, ఏప్రిల్ 20: (ప్రజా జ్యోతి)**
జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులు మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో కొంతసేపు వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది.రైతులు పండించిన జొన్నలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభించి కనీస మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమాచారం అందుకున్న తహసిల్దార్ రాజశేఖర్ ధర్నా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు ధర్నాను విరమించారు.కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు బస్వరాజు దేశాయ్,కుమార్ సింగ్,బోడి రాజు, తానాజీ, రాములు, జైపాల్ మరియు రైతులు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశం

### గృహప్రవేశం ప్రారంభించిన ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20**
బీబీపేట్ మండల కేంద్రంలో గల ఇందిరమ్మ నూతన గృహాన్ని సోమవారం రోజున ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ళ పథకం ఇళ్లు కట్టుకోలేని నిరుపేదవారికి వరంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పేదవారికి ఇట్టి పథకం ఒక వరంగా ఉందని తమ కల ఇలాగా నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో బీబీపేట గ్రామ ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రమేష్, ఉప్పరపల్లి సర్పంచ్ పుట్ట మమత మల్లేష్, ఇంద్రసేన రెడ్డి, సత్తయ్య, మహేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అరుణ్, స్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు



## రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజత సూర్యవంశీ...

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 20..**

బోధన్ పట్టణంలోని రాష్ట్ర వికాలాంగుల అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ వికలాంగులకు సరిపడా ఉపకరణ పరికరాలు నిజాంబాద్ జిల్లాలో ఏ ఒక్కటి కూడా లేకపోవడం బాధాకరమని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపకరణ పరికరాలు ఇప్పటివరకు రాలేదని చేతి కర్రలు ట్రై సైకిల్స్ వినికిడి పరికరాలు బ్లైండ్ స్టిక్స్ ఇలాగే మొదలైన ఉపకరణ పరికరాలు ఏ ఒక్కటి కూడా అందుబాటులో కలెక్టర్ ఆఫీస్ లో లేకపోవడం మా వికలాంగులను ఈ విధంగా చిన్నచూపు చూడడం ఈ ప్రభుత్వానికి ఏ విధంగా సమంజసము అర్థం కావడం లేదు దయచేసి ప్రతి జిల్లాకు ఈ పరికరాలను ముందుగా సమకూర్చాలని వేడుకుంటున్నాము

అదేవిధంగా గత సంవత్సరంలో బ్యాటరీ ట్రై సైకిల్స్ స్కూటీ పెట్రోల్ స్కూటీ వాటికోసం ఆన్లైన్లో అప్లికేషన్ ఇచ్చాక కూడా వాటిని ప్రతి జిల్లాలో మంజూరు అయిన తర్వాత కూడా కొన్ని జిల్లాలలో వికలాంగులకు అందజేయడం జరిగింది మరికొన్ని జిల్లాలలో ఇంకా అందజేయలేకపోవడం బాధాకరం ఎమ్మెల్యేలు చైర్మన్లు ఉంటేనే ఈ వెహికల్స్ ఇస్తామనడం బాధాకరమని సంవత్సరాలు తరబడి మేము ఆన్లైన్లో పదిసార్లు అప్లై చేసినప్పుడల్లా 1000 రూపాయలు ఖర్చు పెట్టుకొని మేము ఆన్లైన్లో డబ్బులు ఖర్చు పెట్టుకొని చేసుకున్నాము అయినా కానీ ఇప్పుడేమో వచ్చినటువంటి కొద్దిపాటి వెహికల్స్ ని కూడా మాకు అందించడానికి ఎమ్మెల్యేల స్వార్థం కోసం వాళ్ళ యొక్క ఓటు బ్యాంకు పెంచుకోవడం కోసం మా దివ్యాంగులను అవమానించడం బాధ పెట్టడం ఎంతవరకు సమంజసం మాకు అర్థం కావడం లేదు దీని మీద ప్రభుత్వం ఆలోచించి ప్రతి జిల్లాలో ఉన్నటువంటి ఈ వెహికల్స్ ను ఈ వారం రోజుల లోపల కచ్చితంగా అందరికీ అందే విధంగా చూడాలని లేకపోతే దీనిపై మా వికలాంగులకు పోరాట సమితి నుంచి పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ లను ముట్టడించి కలెక్టరేట్ కార్యాలయాలను ధ్వంసం చేయడానికి కూడా మేము సిద్ధపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలుగా ఈ యొక్క మాటలను ప్రభుత్వానికి ఘాటుగా హెచ్చరిస్తూ నారు



## కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**-మొక్కజొన్న,జొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలి**

**-భారతీయ కిసాన్ సాంగ్ ఆధ్వర్యంలో ధర్నా**





**సదాశివనగర్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**

రైతులు పండించిన మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలు కేంద్రలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు విట్టల్ రెడ్డి, మండల అధ్యక్షులు కొప్పుల నర్సిరెడ్డి. ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నంది విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పెద్ద ఎత్తున చేపడతామని వారు హెచ్చరించారు. ఇప్పటికే అన్ని జిల్లాలో కొనుగోలు కేంద్రాలు చేసి కేవలం కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు విటల్ రెడ్డి, మండల అధ్యక్షులు కొప్పుల నర్సారెడ్డి, భారతీయ కిసాన్ సాంగ్ నాయకులు జైపాల్ రెడ్డి. గంగారెడ్డి. రాజేందర్. కోతి బాల్ రెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు

**-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపై అసత్యపచారాలు మానుకోవాలి**

**-గిరిజన నాయకుల డిమాండ్.**

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్20(ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డి అభివృద్ధి చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని,మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎమ్మెల్యే మదన్ మోహనరావు పై అసత్యప్రచారాలు మానుకోవాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం మెల్లకుంట తండా గ్రామపంచాయతీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపై తప్పుడు ప్రచారం చేసి, బుర్రజే ప్రయత్నం చేశాడని,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని, ప్రస్తుతం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తండాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించడం సిగ్గుచెటని, మెల్లకుంట తాండ,బెజగం చేరువు తండాలకు రూ. 15 లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేసి,3 కొత్తగా బోరుబావులు వేయించి మోటార్లు బిగించారని తాగునీటి సమస్య తీర్చిన ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుదని,తాండలాల్లో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గూడు కల్పిస్తున్న ఘనత మదన్ మోహన్ రావు దని తెలిపారు.గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాలం



చెల్లాక ఇచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యేదని,ప్రజా ప్రభుత్వంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్న ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుదని వారు పేర్కొన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే అసత్యప్రచారాలు చేస్తున్నారని, మాజీ ఎమ్మెల మాటలు ప్రజలు ఎవరీ నమ్మరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెబోగుడా తండా సర్పంచ్ పార్వతి శంకర్,మెల్లకుంట తండా ఉప సర్పంచ్ వసూరాం,పల్లె బోగూడ తాండ గ్రామ అధ్యక్షుడు హరి, మెల్లకుంట తాండ మాజీ సర్పంచి కొర్ర కెస్లీ వసూరాం,బెజగంచేరువు గ్రామ అధ్యక్షుడు గోపి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వర్జ్యా నాయక్,కిషన్ నాయక్,గొప్య నాయక్,బాబు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సునీల్ రెడ్డి

**ముప్కాల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి:**

ముప్కాల్ మండల కేంద్రంలోని దాసరి లావణ్య నరేష్ కు చెందిన ఇందిరమ్మ నూతన గృహాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చా ర్జ ముత్యాల సునీల్ కుమార్ సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయనను ఇందిరమ్మ లబ్ధిదారులు ఘనంగా సన్మానించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుడికి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారు నూతన గృహ కుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాల్కొండ ఇంచార్జ సునీల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎలేటి రాములు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయకులు ముసుకు ముత్తెన్న అబ్రార్ మల్లారెడ్డి సందీప్ గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి

**మోర్తాడ్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి**

)ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సంపూర్ణ పోషకాహారాన్ని ఇవ్వడానికి మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని మోర్తాడు మండలం పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు అన్నారు. పాలెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం ఉన్నత పాఠశాలకు తీసుకవచ్చి తరగతి గదులు సైన్స్ ల్యాబ్ గ్రంథాలయము విశాలమైన క్రీడ మైదానములను చూపించి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన అవగాహన కల్పిస్తూ సాంకేతికంగా విద్యా బోధనలో మరిన్ని మార్పులు వస్తున్నాయని, ఐఎఫ్పి పానల్ల ద్వారా విద్య బోధన చేస్తున్నామని తెలిపారు. వాటి ద్వారా బోధన ఎలా చేస్తున్నారో చేసి చూపించారు. విశాలమైన క్రీడా మైదానం తో పాటు, అన్ని వసతులు పాఠశాల ఉన్నాయని అందువల్ల ఎనిమిదో తరగతి విద్యార్థులు తమ పాఠశాలలోని చేరాలని ఆయన కోరారు. తామందరము ఉన్నత పాఠశాలకే వస్తామని పిల్లలంతా ప్రధానోపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మహేష్ కుమార్ నరసింహ స్వామి మమత పిఈటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

